# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 311 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 07-11-2025 పేజీలు : 12 వెల రూ.3/




## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం




- ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో..
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కేంద్ర కిషన్ రెడ్డి

వివరాలు 2




## సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

- సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు
- డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు
- డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి
- శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి
- డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి,నవంబర్ 6**

సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన

## ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

- దాడులతో మారుతున్న పరిస్థితులు
- డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం
- పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత



వివరాలు 2



## నేటి కేబినేట్ భేటీ వాయిదా

తిరిగి 12న జరపాలని నిర్ణయం

వివరాలు 2



2 లో

## ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

- 12న పెద్ద ఎత్తున ఆందోళనలు, ర్యాలీలు చేపడతాం
- చంద్రబాబు ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగన్

## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

**హైదరాబాద్,నవంబర్6**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ



మిగతా 2 లో..



బ్యాంకు మోసం కేసు...

## అనిల్ అంబానీకి మరోసారి ఈడీ నోటీసులు

2



## మా అమ్మకు మీరే హీరో..

- ప్రధాని మోదీతో తెలుగు క్రికెటర్ అరుంధతి రెడ్డి

2

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పికాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్థంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ౯-÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

హైదరాబాద్,నవంబర్ 6

గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# నేటి కేబినేట్ భేటీ వాయిదా

హైదరాబాద్,నవంబర్

నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

# ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

అమరావతి,నవంబర్6

ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ విద్యారంగంపై సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం దరిద్రపు పని అని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతూ.. మూడేళ్లలో మేము 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ కాలేజీలు ఏర్పరిచాం. కానీ చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదు. ఇప్పుడు వాటిని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు చేసి అయినా ప్రజల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని అన్నారు. చంద్రబాబు మంచి చేయకపోగా, చెడు చేస్తున్నారని విమర్శించిన ఆయన, విద్యార్థులు దీనిపై ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న ర్యాలీలు నిర్వహిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై డిసెంబర్‌లో ఆందోళనలు చేపడతాం. అంతవరకు చంద్రబాబుకు సమయం ఇస్తున్నామని జగన్ చెప్పారు. అంతేకాకుండా.. 'మా వైసీపీ ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసింది. విద్యా దీవెన కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి రూ.20 వేల చొప్పున అందించాం. పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా చూశాం అని గుర్తుచేశారు. పేదలకు చదువు భారం కాకూడదు. కానీ ఈ ప్రభుత్వం అన్నింటినీ ధ్వంసం చేస్తోంది. పిల్లలు చదవకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.2,200 కోట్ల వసతి దీవెన పెండింగ్‌లో ఉంచారు. మా హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.2 లక్షల మందికి ఉపాధి కల్పించాం, అని మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు.

# మా అమ్మకు మీరే హీరో..

భారత మహిళల క్రికెట్ జట్టు పేసర్ అరుంధతి రెడ్డి, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఓ ఆసక్తికర సంభాషణ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టు బుధవారం ప్రధాని నివాసంలో ఆయన్ను కలిసింది. ఈ సందర్భంగా అరుంధతి రెడ్డి తన తల్లి పంపిన ఓ ప్రత్యేక సందేశాన్ని ప్రధానికి తెలియజేసింది.ఈ సమావేశంలో మాట్లాడే అవకాశం రావడంతో అరుంధతి ప్రధానితో, "మీతో మాట్లాడే అవకాశం వస్తుందని నేను అనుకోలేదు. మా అమ్మ మీకు పంపిన ఒక సందేశాన్ని చెప్పాలనుకుంటున్నాను. ఆమెకు మీరు హీరో అట" అని తెలిపింది. అరుంధతి మాటలకు ప్రధాని మోదీ చిరునవ్వుతో స్పందించారు.అంతేగాక తన తల్లి ఈ విషయం చెప్పడానికే తనకు నాలుగైదు సార్లు ఫోన్ చేసిందని అరుంధతి వివరించింది. "మా అమ్మ నాకు 4-5 సార్లు ఫోన్ చేసి, 'నా హీరోని నువ్వు ఎప్పుడు కలుస్తున్నావు?' అని పదేపదే అడిగింది" అని ఆమె చెప్పడంతో అక్కడున్న వారంతా నవ్వారు. 28 ఏళ్ల అరుంధతి రెడ్డి.. ఇటీవల ముగిసిన మహిళల ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టులో సభ్యురాలు.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

మొదటిపేజీ తరువాయి

ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅత్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

# బ్యాంకు మోసం కేసు... అనిల్ అంబానీకి మరోసారి ఈడీ నోటీసులు

**ఈ నెల 14న విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ**

**ఎస్బీఐ నుంచి తీసుకున్న రుణాల ఎగవేత, నిధుల తరలింపుపై ప్రశ్నించనున్న ఈడీ**

**విచారణ కోసం తమ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్న ఈడీ**

రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. బ్యాంకు మోసం కేసు, మనీలాండరింగ్ ఆరోపణలపై ఆయనను వచ్చే వారం ఈడీ విచారించనుంది. ఈ మేరకు నవంబర్ 14న విచారణకు తమ కార్యాలయానికి హాజరు కావాలని ఈడీ ఆదేశించింది.ఎస్బీఐ నుంచి తీసుకున్న రుణాల ఎగవేత, ఆ నిధుల తరలింపునకు సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ ప్రశ్నించనుంది.రూ. 17 వేల కోట్ల రుణ మోసాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీని ఈ ఏడాది ఆగస్టులో ఈడీ విచారించింది. అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు ఈ మొత్తాన్ని అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈడీ చర్యలు చేపట్టింది. మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలకు చెందిన రూ. 7,500 కోట్లను ఈడీ ఇటీవల జప్తు చేసింది.

# ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

అమరావతి,నవంబర్6

ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు. ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..




**మహానంది, పల్లె వెలుగు :**

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఈగల్ టీం సభ్యులు ప్రసాద్, మనోహర్ తెలిపారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు కరస్పాండెంట్ సిధిన్ సాముయెల్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..మత్తు పదార్థాలకు అల వాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు.విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని చదవాలని, యువతే దేశానికి బలమని తెలిపారు. మత్తు పదార్థాల గురించి ఏమైనా సమాచారం ఉంటే ఈగల్ టీం 19 72 నెంబర్ కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గూడెంలో దోమ తెరలు పంపిణీ.



**మహానంది, పల్లె వెలుగు :**

మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలోని చెంచు గూడెం గిరిజనులకు దోమతెరలను పంపిణీ చేశారు. గురువారం మండల బీసీ సెల్ నాయకులు పాశం శ్రీనివాసులు ఆధ్వర్యంలో 200 దోమతెరలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా వర్షాలు కురవడంతో వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దోమతెలను పంపిణీ చేశామన్నారు.దోమ తెరలను ప్రతి ఒక్కరు వాడుకోవాలన్నారు. దోమతెరలు వాడడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాశం రమణ,ఐ టీడీపీ మండలం నెంబర్ పి శేషు,జి. శ్రీను,కోలా అంజి. గుల్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## కుంట కట్ట విషయం అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం




**తెంచిన కుంటకట్ట అలుగును పూడ్చుకుంటున్న రైతులు**

**దొర్నిపాడు నవంబర్ 6 పల్లె వెలుగు న్యూస్**

నంద్యాల జిల్లాదొర్నిపాడు మండలం%ఔ% గోవిం దిన్నే గ్రామ రెవెన్యూ పరిధి లోగల 1209సర్వే నెంబర్ లో ఉన్న 22ఎకరాల విస్తీర్ణం లో గలకుంటఅలుగు ను కొందరు తెంచడం తోదాదాపు 500ఎకరాల పంటనష్టం జరిగిలక్షల్లోనష్ట పోయామనిబాధిత రైతులు దొర్నిపాడు తాసిల్దార్ కు విన్నవించుకొని ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని మూడు గ్రామాల రైతులు అంటున్నారు,ఈ కుంట నీరు డబ్ల్యూ గోవిందిన్నే భీముని పాడు ,జోలదోరాసి. గ్రామాలకు చెందిన 1500ఎకరాలతమ పొలాలకుమందులు పిచి కారి చేయడానికి. గొర్రెలు, బర్రెలు మొదలగు పశుపక్షాదులు తాగడానికిఈ కుంటే నీరెఆధారం కాబట్టి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తెంచిన కుంట కట్టఅలుగు ను రైతులందరం కలిసి పూడ్చుకుంటున్నామనిఅన్నారు సంబంధిత శాఖ అధికారులు కట్టను తెంచిన వారిపై చర్యలు తీసుకుంటూ నకిలీ పట్టాలను రద్దుచేసి కుంటలోనీటి నిలువలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పంటలు నష్టపోయిన రైతులు కోరుచున్నారు

# పి.పి.పి విధానం రద్దు అయ్యేంతవరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటం కొనసాగిస్తుంది



**- వైయస్ఆర్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఫయాజ్ అహ్మద్**

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 6**

పీపీపీ విధానాన్ని రద్దు చేసినందుకు వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజల కోసం విద్యార్థుల కోసం పోరాడుతూనే ఉంటుంది అని వైస్సార్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ %డ% మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ అన్నారు ఆయన మాట్లాడుతూపేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా కొత్త మెడికల్ కాలేజీలను స్థాపించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిదే. కానీ ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పి.పి.పి) విధానాన్ని ప్రవేశపెట్టి విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులపై భారీ భారం మోపుతోంది. అన్నారుఈ అన్యాయ విధానానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే వై. సాయి ప్రసాద్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారంఆదోని ప్రధాన రోడ్డులో "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" లో భాగంగా ఆదోని బైపాస్ లో ఉన్న షాపులను షాప్ టు షాప్గా ప్రజల నుండి సంతకాలు సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉలిద్ర యేసేబు, పట్టణ కార్యదర్శి బాలు, పార్టీ నాయకులు సాబీర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయండి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**






జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో ఆమె ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలను ఆదేశించారు. సదరు ప్రతిపాదనలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పునఃపరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, సంబంధిత స్కెచ్లు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో నదులు, గుట్టలు దాటలేని లేదా రెండు కిలోమీటర్లకు మించి ప్రయాణించాల్సిన ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1629 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో ఐదు కేంద్రాల పేర్లను (శ్రీశైలం-4, బనగానపల్లె-1) మార్చడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 36 పోలింగ్ కేంద్రాల మార్పుకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ-9, శ్రీశైలం-6, నంద్యాల-13, బనగానపల్లె-1, డోన్-7 కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఇక నూతనంగా 113 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ-13, శ్రీశైలం-8, నంద్యాల-48, బనగానపల్లె-29, డోన్-5, నందికొట్కూరు-10 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కొత్త కేంద్రాలు ఏర్పాటయ్యాక జిల్లాలో మొత్తం 1742 పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు.కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాల్లో ఉండకుండా, అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే నూతన పోలింగ్ కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలు లేదా కళాశాలల భవనాల్లో ఏర్పాటు చేయకూడదని, రాజకీయ పార్టీ ప్రతినిధులతో అనుబంధం ఉన్న ప్రైవేటు స్థలాలను ఉపయోగించరాదని స్పష్టం చేశారు. పిఆర్పి యాక్ట్ 1950, సెక్షన్ 13(బి) ప్రకారం బిఎల్ఓలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓలు సరైన రీతిలో విధులు నిర్వర్తించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలను ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల విభాగానికి సంబంధించిన ఆపరేటర్ పోస్టుల భర్తీని త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.

రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఉన్న ఒక పోలింగ్ కేంద్రం స్థానిక శాసనసభ్యుని ఇంటి సమీపంలో ఉందని, దానిని మార్పు చేయాలని కోరారు. అలాగే పాండురంగాపురం%-%బాపూజీ నగర్ ప్రాంతంలో సుమారు 1200 మంది ఓటర్లు ఉన్నందున అక్కడ ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. పోలింగ్ కేంద్రాల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు వేర్వేరుగా ఉండేలా చూడాలని సూచించారు. రాబోయే ఎన్నికల సమయంలో గర్భిణీ స్త్రీలకు హోమ్ ఓటింగ్ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, శివనాగజ్యోతి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరపున ప్రసాద్ రెడ్డి, శివరాం రెడ్డి బిజెపి తరపున కసెట్టి చంద్రశేఖర్, సిపిఐ తరపున నరసింహులు, బహుజన సమాజ్ పార్టీ తరపున కె. శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరం..!





**- చిన్నతుంబలం గ్రామంలోని మైనర్ బాలిక బాల్య వివాహంను నిలిపివేసిన అధికారులు...**

**- బాల్య వివాహం వలన కలిగే దుష్ఫలితాలు మరియు బాల్య వివాహం నిరోధక చట్టం గురించి వధువు తల్లిదండ్రులకు వివరించిన అధికారులు...**

**( పల్లె వెలుగు న్యూస్ ) :**

పెద్దకడుబూరు మండలం నవంబర్ 06 :- కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామానికి చెందిన మంగలి నరసన్న, మంగలి రాధమ్మ దంపతుల కుమార్తె అయినా మంగలి సరస్వతి 16సంబీ వయస్సు గల మైనర్ బాలికను కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం అగ్రహారం గ్రామానికి చెందిన మంగలి రాఖేష్ అనే యుకుడితో వివాహం చేయడానికి ప్రయత్నిస్తుండగా సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు జోక్యం చేసుకొని బాల్య వివాహన్ని నిలుపువేయడం జరిగింది... గురువారం వధువుతో పాటు తల్లిదండ్రులను మరియు కుటుంబ సభ్యలను స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిపించి చిన్న వయస్సు గల మైనర్ బాలికకు వివాహం చేయడం చట్ట రీత్యా నేరమని సంబంధిత ప్రభుత్వ అధికారులైన ఎస్ఐ నిరంజన్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్. విజయకుమారి, మహిళా సంరక్షణ శాఖ అధికారిని హరిత మరియు ఎఎస్ ఐ నటరాజు కలిసి వధువు కుటుంబ సభ్యలకు అవగాహన కల్పిస్తూ వివరించారు... బాల్య వివాహం వలన కలిగే దుష్ఫలితాలు మరియు బాల్య వివాహం నిరోధక చట్టం గురించి వధువు తల్లిదండ్రులకు వివరించారు. బాల్య వివాహలకు ప్రోత్సహించిన వారికీ కూడా కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. నాన్ బేయిలేబుల్ మరియు పొక్సో చట్టం ప్రకారం కూడా కఠిన శిక్షలు విధించే అవకాశం ఉందని వారికీ తెలియజేశారు... (వధువు) సరస్వతి ని చదువు పట్ల ఆసక్తిని కల్గించి, కుమార్తెను చదివించడానికి తల్లిదండ్రులు ప్రయత్నం చేయాలనీ, మంచిగా చదువుకున్న ప్రతి విద్యార్థికి భవిష్యత్ కాలంలో మంచి భవిష్యత్ ఉంటుందని, చదువు పూర్తి అయ్యాక 18సంవత్సరాలు నిండిన తరువాత మేజర్ వయస్సులో అమ్మాయిలకు వివాహాలు జరిపించాలని అధికారులు వెల్లడించారు...

# భారీ సుడిగాలి ధ్వంసం అయిన పంటలు

**-అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**భూపాలపల్లి నవంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

బారి సుడిగాలికి ధ్వంసం అయిన పంటలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు.పలిమెల మండలం లెంకల గడ్డ శివారు అటవి ప్రాంత పంట పొలాలలో మంగళవారం బారి సుడిగాలి ప్రభావానికి పంటలు, అడవిలో చెట్లు కూలిపోగా సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంటలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలి అని అధికారులను ఆదేశించారు.అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వాహనం వెళ్ళడానికి అవకాశం లేకపోగా మోటార్ సైకిల్ పై అటవీ శాఖ అధికారులతో కలిసి వెళ్లి నేలకొరిగిన వృక్షాలను





పరిశీలించారు. అటవి ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి అడవుల పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి అనీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ సునీల్, ఎంపిడిఓ సాయి పవన్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు



పాల్గొన్నారు.

# పరివర్తన లైఫ్ సెంటర్లో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమమును నిర్వహించిన ఒకటో వార్డు కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బిసి కాలనీలో ఉన్న పరివర్తన లైఫ్ సెంటర్లో ఉండే అనాధ పిల్లలకు ఒకటో వార్డు కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున తండ్రి పిచ్చికే ప్రసాద్ 25వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకుడు అబ్రహం మాట్లాడుతూ ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున తండ్రి ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఇక్కడ ఉండే అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని, గత 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వారి తండ్రి జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేస్తుంటారని , ఇక్కడ ఉండే పిల్లలకు ఏ అవసరం వచ్చినా సహాయ సహకారాలు అందిస్తున్న నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్త మిత్రుడు నాగరాజయ్య, ప్రసాద్ ( బల్లి ),గుల్లి, లోహిత్ రెడ్డి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# వర్గపోరులో ముందు ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్సీ విమర్శలు



**సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి బాధితులను పరామర్శించింది కనబడలేదా**

**అధికారులు సర్వే చేస్తున్నారు,ప్రభుత్వం ఆదుకుంటుంది రైతన్న ఆందోళన వద్దు**

**రాష్ట్రంలో కనుమరుగు కానున్న బీఆర్ఎస్ పార్టీ**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

**భూపాలపల్లి నవంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరులో ముందు ఉండాలని ఉద్దేశంతోనే ఎమ్మెల్సీ మధుసూదనాచారి ప్రజా ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. అకాల వర్షాలకు ముంపు బాధితులను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించింది వారికి కనబడలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడైనా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించారా..బాధితులను మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్షంగా పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా..ఏకకాలంలో పెద్ద మొత్తంలో రైతులకు లక్షలలో రుణమాఫీ చేసిన పరిస్థితి ఉందా..వీటికి ఎమ్మెల్సీ మధుసూదనాచారి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం రైతులను వాడుకోవద్దని సూచించారు. వ్యవసాయ అధికారులు సర్వే చేస్తున్నారని, నష్టపోయిన ప్రతి ఎకరానికి నష్టపరిహారం అందిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. 2018 ఎన్నికలలో భూపాలపల్లిలో ప్రజా నిర్ణయంలో మూడో స్థానానికి పడిపోయిన మధుసూదనాచారి ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కౌంట్ డౌన్ ఎప్పుడో స్టార్ట్ అయిందని అతి తక్కువ సమయంలో ఆ పార్టీ కనుమరుగు అవుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రుణమాఫీ, బోనస్ ఇస్తున్నది కనపడకపోవడం విడ్డూరమన్నారు. స్వలాభం కోసం విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, ఆకుతోట సమ్మిరెడ్డి, బాసని రవి, మారపల్లి వరదరాజు, మార్కండేయ వడ్డేపల్లి శ్రీనివాస్, వలపదాసు రాము, వీరన్న, చిరంజీవి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నాను జయప్రదం చేయండి

**-9,10 తేదీల్లో పెద్ద తులం గ్రామం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు పాదయాత్ర సిపిఎం పార్టీ.**

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 6:**

సాగునీరు, త్రాగు నీరు, మరియు రోడ్లు ,డ్రైనేజీలు విద్యా ,వైద్యం మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ నవంబర్ 9, 10 తేదీలలో పెద్ద తుంబలం గ్రామం నుండి జరుగు పాదయాత్ర,10 వ తేదీన కార్యాలయం ముందు మహా ధర్నాను జయప్రదం చేయాలి.

సిపిఎం పార్టీ చేపట్టిన పాదయాత్ర మరియు మహాధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ ఆటో జాత రెండో రోజు గణేకల్ గ్రామం నుండి ప్రారంభించారు.ఈ జాత కడితోట, జీ. హొసల్లి, హానవాళ్లు, పెద్ద హరివాణం ఎడవల్లి, బలదూర్, సంతేకుడ్లూరు, చిన్న హరివణం, చిన్న గోనెహాలు గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి.వీరారెడ్డి మాట్లాడుతూ ఆదోని మండలానికి సాగునీటి సౌకర్యం కల్పించడంలో గత ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఇప్పటికైనా ప్రభుత్వాలు గుర్తించి మేలిగనూరు దగ్గర వరద కాలువ నిర్మాణం చేసి ఆదోని కొండల్లో ఉన్న రిజర్వాయర్లకు నీళ్లు నింపి ఆదోని మండలానికి సాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.




త్రాగునీటి సమస్య పరిష్కారానికి మండలంలోని ఎస్ఎస్ ట్యాంకుల నుండి అదనపు పైప్ లైన్లను వేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు అయ్యన్న, శాఖ కార్యదర్శిలు విరుపాక్షి, అనిఫ్ భాష, గోవిందు, పరమేష్, పార్టీ సభ్యులు, లక్ష్మన్న, హుసేని, వీరేష్, చిరంజీవి, రామలింగప్ప, గజ్జప్ప, ఆ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుబావిలో స్మశాన వాటికకు రక్షణ గోడ

**మంచినీటి సమస్య పరిష్కారం కొరకు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలి.**
**ఈనెల 10వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి సిపిఎం.**

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 6**

ఆదోని పట్టణ సమస్యలు పరిష్కరించాలని, ఆదోని సమగ్రాభివృద్ధి కొరకు ఈనెల 10వ తేదీ ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్లుబావిలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. పాదయాత్ర ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, వీరు మాట్లాడుతూ ప్రధానంగా కల్లుబావి స్మశాన వాటికకు కల్లుబావి, శంకర్ నగర్, ప్రకాష్ నగర్, భాస్కర్ రెడ్డి కాలనీ, వైయస్సార్ కాలనీ, భీమ్ రెడ్డి కాలనీ ప్రజలకు ఇది ఒకటే స్మశాన వాటిక ఉంది.అయితే ప్రస్తుతం స్మశాన వాటికకు రక్షణ గోడ లేకపోవడంతో రాత్రి వేళలో కుక్కలు, పందులు స్మశానం లో ఉన్న శవాలను బయటకు తీసుకొచ్చి చుట్టుపక్కల ఉన్న ఇళ్ల మధ్యలో వదిలేసి వెళ్లడం జరుగుతున్నాయి. దీంతో అక్కడి ప్రజలు భయాందోళన గురవుతూ తీవ్ర ఇబ్బందులు

ఎదుర్కొంటున్నారు వారు తెలిపారు. అలాగే స్మశాన వాటికకు వెళ్లి వచ్చిన తర్వాత కనీసం కాళ్లు (శుభ్రం చేసుకోవడానికి)

కడుక్కోవడానికి కూడా నీటి సౌకర్యం లేదు.కావున స్మశాన వాటికకు రక్షణ గోడ, రోడ్డు నీటి సౌకర్యము,విశ్రాంతి షెడ్డు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా భాస్కర్ రెడ్డి కాలనీ నందు మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలనీ వారు తెలిపారు. శంకర్ నగర్ దగ్గర ఉన్న వంకకు రక్షణ గోడ నిర్మించి, రోడ్డు సౌకర్యం కల్పించాలి. బీసీ కాలనీ, ప్రకాష్ నగర్ నందు స్త్రీల మరుగుదొడ్ల సమస్యను పరిష్కారం చేయాలి. అదేవిధంగా శంకర్ నగర్ లో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ మరమ్మత్తు పనులు చేపట్టి, మహిళలకు ఉపాధి శిక్షణ కేంద్రంగా మార్చాలనీ వారు డిమాండ్ చేశారు . ఈ ప్రాంతంలో మంచి నీటి సమస్య పరిష్కారం కొరకు




ఓహెర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు మహాధర్నాను ప్రజల అధిక సంఖ్యలో పాల్గొవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న, తిప్పన్న, నాయకులు నాగరాజు, కృష్ణమూర్తి, మల్లయ్య, మనోహర్,రామదాసు, ఉరుకుందు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

**పాణ్యం, నవంబర్ 6, పల్లె వెలుగు:**

కడప జిల్లా పులివెందులలో ఈనెల 7వ తేదీ నుండి 9 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో జరిగే 26 జిల్లాల అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలో భాగంగా నంద్యాల జిల్లాకి చెందిన బాలికల క్రీడా కారులకు రోటరీ ఇన్నర్ వీల్ మాజీ ప్రెసిడెంట్ సేవా సంస్థల అధ్యక్షుడు చెన్నమ రాజా,వసుంధర దేవి పదివేల రూపాయలు విలువ చేసే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.క్రీడా బాలికలు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని కబడ్డీ క్రీడాకారులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని క్రీడలతో పాటు చదువులో కూడా ముందు ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కమిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సుబ్రహ్మణ్యం, విజయానికేతన్ పబ్లిక్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ రాజశేఖర్ తదితరులు



## జర్నలిస్ట్ నేతల పరామర్శ.



**భూపాలపల్లి నవంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

మహాదేవపూర్ మండల కేంద్రంలో టీవీ9 న్యూస్ రిపోర్టర్ వేల్పుల వెంకటేష్ ముదిరాజ్ సంరక్షకురాలు,మాతృమూర్తి బియ్యల మధునమ్మ ఇటీవల అకాల మరణం చెందగా గురువారం వారి కుటుంబాన్ని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నేతలు పరామర్శించి ఓదార్చారు.వారిలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,ఉపాధ్యక్షులు గట్టు.రవీందర్,వలి,కొలమహేష్,టీయూడబ్ల్యూజే 143 జిల్లా టెంజు అధ్యక్షుడు అంబాల సంపత్ తదితరులు వున్నారు.

## జర్నలిస్టు నేతలు పరామర్శ.



**భూపాలపల్లి నవంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

ఆర్ బి న్యూస్ రిపోర్టర్ రామగిరి సుమన్ కు మాతృమూర్తి రామగిరి సుజాత ఇటీవల అకాల మరణం చెందగా గురువారం వారి కుటుంబాన్ని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నేతలు పరామర్శించి ఓదార్చారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,ఉపాధ్యక్షులు గట్టు రవీందర్,జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి,టీయూడబ్ల్యూజే -143 జిల్లా టెంజు అధ్యక్షులు అంబాల సంపత్,తిక్క ప్రవీన్,బండ మోహన్ తదిరులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్య అందించడానికి సిటి స్కాన్ యంత్రం జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి నవంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

పేద ప్రజలకు మెరుగైన మెరుగైన వైద్య సేవలందించడంలో సిటీ స్కాన్ యంత్రం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.కీలకమని, ప్రత్యేకంగా ప్రమాదాలు, అత్యవసర వైద్య చికిత్స, నిపుణుల నిర్ధారణకు ఇది చాలా ఉపయోగకరమని తెలిపారు.గురువారం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ తమ సీఎస్ఆర్ నిధుల నుండి ఆధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతీక్ కుమార్ చక్రవర్తి, డిప్యూటీ మేనేజర్లు డాక్టర్ పి. వేణుబాబు, సునీల్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేషన్ కలిసిన బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు

-పలు అభివృద్ధి అంశాలపై నారా లోకేష్ తో చర్చించిన రామాంజనేయులు.
-బెస్త సంక్షేమం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని హామీ.

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 6**

ఈ రోజు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఏపీ బెస్త సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన బెస్త రామాంజనేయులు బెస్త జయ సూర్య లు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమం లో శ్రీ నారా లోకేష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో బెస్త సామాజిక వర్గం వారు ఎదుర్కొంటున్న సమస్యలు,గత ప్రభుత్వం బెస్త మాత్సకారులను నయవంచన చేసి జీఓ 217 ను తీసుకువచ్చి బెస్త



సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు.గతం లో సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్సకారుల కు ఎటువంటి భరోసా దక్కక సముద్రాలలో చిక్కుకుపోయి శ్రీలంక జైలులో ఏళ్లకు ఏళ్లు మగ్గిపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మత్సకారుల కోసం జీఓ 217 రద్దు చేస్తూ చేపల పెంపకం,ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తూ ప్రత్యేక కార్యాచరణ తో బెస్త సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వం బెస్తల అభ్యున్నతి కి పాటుపడుతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో బెస్త లు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని కాబట్టి ప్రభుత్వ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లాలని తద్వారా ఆంధ్ర రాష్ట్ర పురోగతికి ప్రతి ఒక్కరు బాధ్యతతో ముందుకు వెళ్లాలని బెస్త రామాంజనేయులు కు సూచించారు.ఈ కార్యక్రమం లో ఆదోని నియోజకవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు శ్రీ బెస్త జయ సూర్య పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన వివిధ శాఖల అధికారులు,సిబ్బంది





### ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి నవంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జన్మదినం సందర్భంగా గురువారం వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా అభివృద్ధి, సేవలు, పరిపాలనలో కలెక్టర్ రాహుల్ శర్మ చూపుతున్న కృషి, శ్రద్ధ, ప్రజల పట్ల చూపుతున్న సేవాభావం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నారాయణ అంతర్గత ఆటల పోటీలు

-క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి.
నారాయణ పాఠశాలలో విద్యార్థులకు ఆటలు పోటీలు.
-క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం.

**ఆదోని పల్లె వెలుగు నవంబర్ 6**

ఈరోజు ఆదోని నారాయణ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులు గ ఏజిమ్ రమేష్ మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని మరియు సాంఘిక పరమైన అవగాహన అలవార్చుకుంటారని ఇక్కడ గెలుపొందిన జట్టు జిల్లా స్థాహిలో పాల్గొనడం జరుగుతుంది అని తెలిపారు ఈ సభకు ప్రధాన ఉపాధ్యాయురాలు అయినటువంటి లక్ష్మీ రెడ్డి అధ్యక్షతన వహిస్తూ గెలుపోటములు సహజమని ఓటమి గెలుపుకు తొలిమెట్టని ప్రతి తల్లిదండ్రులు చదువుతోపాటు క్రీడలో కూడా జీవితంలో ఒక భాగం అని ప్రతిభా గల విద్యార్థిని




విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసారు ఈ కార్యక్రమినికి అతిధులుగా విద్యార్థుల తల్లీ దండ్రులను మరియు హై స్కూల్ జోనల్ కో ఆర్డినేట్ శ్రీ హరి రెడ్డి నారయణ పాఠశాలలో చదువులు ఒక్కటే కాదు విద్యార్థులకు





మానసిక ఉల్లాసనికి దోహధపడే ఆటలను నేర్పడం లో నారాయణ ప్రథమం స్థానం లొ ఉంటుంది అని తెలిపారు.

# బుగులోని జాతరలో సింగరేణి ఉద్యోగుల సేవలు

**భూపాలపల్లి నవంబర్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:**

సింగరేణి సంస్థకు చెందిన ఉద్యోగులు, స్కౌట్స్,గైడ్స్ సభ్యులు రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు లోని బుగులోని వేంకటేశ్వర స్వామి జరిగిన జాతరలో విశేష సేవలు అందించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు సకాలంలో సహాయం అందిస్తూ తమ సేవా భావాన్ని చాటారు.స్కౌట్స్,గైడ్స్ సభ్యులు జాతర ప్రాంగణంలో శ్రామిక సేవలు అందించారు. ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీటి పంపిణీ, వైద్య సహాయం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జాతరలో తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో కలిపారు. అదనంగా,



జాతర ప్రాంగణంలో పరిశుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు



అవగాహన కల్పించారు.స్కౌట్స్ సేవలను భక్తులకు అందించినందుకు ఉద్యోగులను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అభినంధించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటు సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకరావాలని ఉద్యోగులకు సూచించారు.

## కోటి సంతకాల్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు



ఈరోజు అనంతపురం జిల్లా కేంద్రంలో యువజన విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో %ఫ్రా% విధానం కి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం నియోజకవర్గం హీరేహాల్ మండల యువజన విభాగం అధ్యక్షుడు %ఎన్% హనుమంతు రెడ్డి. బొమ్మనాహల్ మండలం యూత్ విభాగం అధ్యక్షులు బడిగే వన్నూరస్వామి బంగి వన్నూరు స్వామి . కురుబ టికరాజు ధరన్న లో పాలుగొనడం జరిగిది.



## క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ



పాణ్యం, నవంబర్ 6, పల్లె వెలుగు: కడప జిల్లా పులివెందులలో ఈనెల 7వ తేదీ నుండి 9 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో జరిగే 26 జిల్లాల అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలో భాగంగా నంద్యాల జిల్లాకి చెందిన బాలికల క్రీడా కారులకు రోటరీ ఇన్నర్ వీల్ మాజీ ప్రెసిడెంట్ సేవా సంస్థల అధ్యక్షుడు చెన్నమ రాజా,వసుంధర దేవి పదివేల రూపాయలు విలువ చేసే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.క్రీడా బాలికలు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని కబడ్డీ క్రీడాకారులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని క్రీడలతో పాటు చదువులో కూడా ముందు ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కమిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సుబ్రహ్మణ్యం, విజయనికేతన్ పబ్లిక్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవలు: విద్యార్థులకు సైబర్ చట్టాలపై అవగాహనకర్నూలు డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్ నందు అవగాహన సదస్సులో విజేతలకు బహుమతులు అందజేత



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో : జాతీయ న్యాయ సేవ దినోత్సవం (నవంబర్ 9)ను పురస్కరించుకుని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (%ఐూూా%) ఆధ్వర్యంలో కర్నూలులోని బి క్యాంప్, డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సును విజయవంతంగా నిర్వహించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు %ఐూూా% అధ్యక్షులు జి. కబర్ధి సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఈ సదస్సును పర్యవేక్షించారు.సైబర్ చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై వివరణఈ సందర్భంగా కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ, జాతీయ న్యాయ సేవ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా, నేటి యువతకు అత్యంత కీలకమైన సైబర్ చట్టాలు మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. న్యాయపరమైన అక్షరాస్యత ఎంత అవసరమో ఆయన నొక్కి చెప్పారు.అనంతరం, కాలేజీలో నిర్వహించిన వివిధ న్యాయ సేవల పథకాల గురించి జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జడ్జి చేతుల మీదగా సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి, వైస్ ప్రిన్సిపల్ హేమంత్, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ ఫక్రునిసా బేగం, డాక్టర్ వింధ్యవాసిని దేవి, నాగరాజు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడంలో ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడింది.

# పెట్టుబడిదారి సమాజ విముక్తికై కార్మికులలో చైతన్యం కల్పించాలి సిఐటియు.

- పల్లె వెలుగు నంద్యాల రూరల్.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు కార్పొరేషన్ ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేస్తూ ఉందని కార్మిక వర్గం చైతన్యమై పెట్టుబడిదారీ సమాజానికి ముగింపు పలకాలని కార్మిక రాజ్య స్థాపనకై ప్రతి ఒక్క కృషి చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు అన్నారు.స్థానిక సిఐటియు కార్యాలయం నందు సిఐటియు పట్టణ మహాసభ సిఐటి అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత న జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, సిఐటియు పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, సిఐటియు సీనియర్ నాయకులు శ్రీనివాసమూర్తి, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు నరసింహులు సునీత, సుజాత, శివమ్మ లతోపాటు హమాలీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు వందమందికి పైగా పాల్గొనడం జరిగింది. ముందుగా పట్టణ మహాసభ ప్రారంభానికి ముందుగా సిఐటియు జెండాను సిఐటియు సీనియర్ నాయకులు, ఉపాధ్యక్షులు తోట మద్దులు ఎగరవేయడం జరిగింది.

అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులకు బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు సివిల్ కోడ్ లుగా చేసి కార్మికులను నయా బానిసలుగా చేయాలని కోరారు . పరిశ్రమల లో యాజమాన్యాలు చెప్పింది వినాలి ఇచ్చిందే తీసుకోవాలి సమ్మె చేసే హక్కు అడిగి హక్కు




లేకుండా చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలైలో జరిగిన సమ్మెలో 30 కోట్ల మంది కార్మికుల పాల్గొని మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక పంపడం జరిగిందని తెలిపారు . కార్మికుల జోలికి వస్తే సహించేది లేదన్న సంకేతాన్ని హెచ్చరికను కార్మిక లు సమ్మె రూపంలో తెలియజేసినారని, ప్రభుత్వం కార్మికుల కు సంబంధించిన వ్యతిరేక విధానాలను అవలంబించాలంటే భయపడే పరిస్థితిలో ఉందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కన్నా వేగంగా చేసి ప్రజలకు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందించాల్సిన సేవను దూరం చేయడం జరుగుతుందని, అక్కడ పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని ఇప్పటికే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదని, స్కీం వర్కర్లకు కనీస వేతనం 22 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు . ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం సమస్యలను పరిష్కారానికి చూపడం లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 13:15 పని విధానాన్ని అమలుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చాలా దుర్మార్గమని కార్మికులను రోబోలుగా పని చేయించుకుని వాళ్లను జీవితాలతో చెలగాటమాడేటువంటి విధానాలను అవలంబిస్తుందని, ముఖ్యంగా పీఎం మోడీ ప్రభుత్వం ఏది చెప్తే దానికి డు డు బసవన్నలాగా తల ఊపుతున్న చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అధికారం రాకముందుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజల సంక్షేమమే ధ్యేయమని పలికిన మాటలు ఏమయ్యాయని అన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న ఏ ఒక్క మహిళకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి ప్రతినెలా 1500 రూపాయలు అందజేస్తామని చెప్పి నా హామీ ఏమైందని అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేసేటువంటి కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఏమైందని 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు ఇప్పటికే సూపర్ సెక్స్ అమలు చేశామని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ హామీలు సూపర్ సిక్స్ లోని కదా అని ప్రశ్నించారు. ఎవరైనా హామీలు సూపర్ శిక్ష నెరవేరలేదని అడిగితే వారి పైన కేసులు పెట్టండి ప్రశ్నించే వారిపైన దుర్మార్గంగా అణచివేతకు గురి చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వానికి రాబోయే కాలంలో పతనం తప్పదని, గతంలో స్కీమర్కర్ల జోలికి వస్తే ఏ మేరకు అధికారానికి ఎన్ని సంవత్సరాలు దూరమయ్యాడో చంద్రబాబుకు బాగా తెలుసునని మళ్లీ స్కీమ్ వర్కర్లను విస్మరించేటువంటి ప్రయత్నం జరుగుతుందని, గతాన్ని గుర్తు చేసుకుంటే భవిష్యత్తు ఉంటుందని లేకపోతే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## భారత రత్న డా. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల గురించి తెలుసుకున్న ఎన్ఎండి ఫిరోజ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భారత రత్న డా. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబర్ 11, 2025 న "మైనారిటీ సంక్షేమ దినోత్సవం"ను నంద్యాల జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమాధికారి సబీహా పర్వీన్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ డా. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మూడు భాషల్లో (తెలుగు, ఇంగ్లీష్, %ఉ% ఉర్దూ) హై స్కూల్, ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలలో చదువుతున్న విద్యార్థి%-%విద్యార్థినుల కోసం నిర్వహించబడనున్నాయి. సంబంధిత పాఠశాలలు మరియు కళాశాలలు తమ తమ ప్రాంగణాల్లో ఈ పోటీలను నిర్వహించుకోవాలన్నారు . అదే విధంగా, నంద్యాల జిల్లా కేంద్రంలో నవంబర్ 11వ తేదీన



మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ నేపథ్యంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఏర్పాట్లను జిల్లా మైనారిటీల సంక్షేమాధికారి శ్రీమతి సబీహా పర్వీన్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ , రీజనల్ ఉర్దూ డైరెక్టర్ హసముద్దీన్ , ఇమాములు సంఘం నాయకులు హాఫిజ్ అంజాద్ సిద్దికి , షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో కమనీయం.. కార్తీక పౌర్ణమి వైభవం






శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జ్వాలా తోరణ ప్రదర్శనలో పాల్గొన్న భక్తజనం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పవిత్రమైన కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని, కర్నూలు నగరంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ గౌరీ శంకర స్వామి వారికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి దివ్య ఆశీస్సులతో, గురుదత్త జై గురుదత్త నామ స్మరణతో అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపారు. ప్రాతఃకాలంలో రుద్రాభిషేకాలు, హోమాలు ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రాతః కాలంలో శ్రీ గౌరీ శంకర స్వామి వారికి లఘున్యాస పూర్వక రుద్రాభిషేకములు మరియు విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తుల శ్రేయస్సు కాంక్షిస్తూ కుబేర పాశుపత హోమంతో పాటు శ్రీ లలిత సహస్రనామ మరియు లక్ష్మీ సహస్ర హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. జ్వాలా తోరణ దర్శనం సాయంకాలం శ్రీ గౌరీ శంకర స్వామి వారికి ప్రదోష కాలార్చన మరియు అభిషేక, విశేష అర్చనలు జరిగాయి. ప్రధాన ఘట్టంగా, శ్రీ మహా గౌరీ సమేత శ్రీ గౌరీ శంకర స్వామి వార్ల ఉత్సవ మూర్తులను దేవాలయ మాడ వీధులలో పల్లకి సేవ ద్వారా ఊరేగించారు.

ఊరేగింపు అనంతరం ఆలయ ప్రాంగణంలో జ్వాలా తోరణ ప్రజ్వలన కార్యక్రమం జరిగింది. భక్తులు భక్తి పారవశ్యంతో ఆది దంపతులతో కలిసి జ్వాలా తోరణ ప్రదక్షిణం చేసుకున్నారు. చివరిగా, భక్తులందరికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులైనందుకు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## పిజిఆర్ఎస్ కు ప్రాధాన్యత



**ఆర్డీవో నాగజ్యోతి**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 6: ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి పేర్కొన్నారు. గురువారం మర్యాదపూర్తి గురువారం బండి ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ కార్యదర్శులతో ఆర్డీవో సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించడంలో చొరవ చూపాలని అన్నారు. ఎన్ హెచ్ - 167 కె పెండింగ్ క్లెయిమ్స్ ను త్వరితగచ్చిన పూర్తిచేయాలని రెవెన్యూ కార్యదర్శిలను ఆదేశించారు. రామాపురం గ్రామంలో రి సర్వే సమస్యల గురించి ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ కార్యదర్శిలకు ప్రజా సేవలను వేగంగా పారదర్శకంగా అందించేందుకు అవసరమైన చర్యలు కూడా తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులను నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని సూచించారు. అధికారులు సమన్వయం పెంచి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్డీవో నాగజ్యోతి రెవెన్యూ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ పద్మావతమ్మ రెవిన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మట్కా రాయడం ఆపేయండి..



**కోసిగి, నవంబర్ - 06 (పల్లె వెలుగు):**

మండల కేంద్రంలో గతంలో మట్కా వ్రాసే అలవాటు ఉన్న వ్యక్తులను తనిఖీ చేశారు. రాసే అలవాటు ఉండే వ్యక్తులకు స్టేషన్ వద్దకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా మట్కా వ్రాసినా, అందులకు డబ్బులు కట్టినా, మట్కాను ప్రోత్సాహించిన వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోబడును అని వారిని హెచ్చరించారు.

## నంద్యాలలో జరగబోయే స్కూల్ ఆయాలు, స్వీపర్స్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ఏఐటియుసీ యూనియన్ మండల సెక్రటరీ మహేష్ పిలుపు.

**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి :-**

నంద్యాల జిల్లాలో నవంబర్ 9వ తేది, ఆదివారం నాడు జరగబోయే జిల్లా స్థాయి స్కూల్ ఆయాలు, స్వీపర్స్ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటియుసీ యూనియన్ మండల సెక్రటరీ మహేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొలిమిగుండ్ల మండలంలోని జడ్పీహెచ్ఎస్, హై స్కూల్ ను సందర్శించి అక్కడ ఉన్నటువంటి ఆయా, స్వీపర్స్ ని కలిసి వారి సమస్యలు తెలుసుకుని మీకు ఏఐటియుసి అన్ని విధాలుగా ముందు నిలబడి పనిచేస్తుంది కావున నంద్యాలలో జరగబోయే జిల్లా మహాసభలకు తప్పక హాజరుకావాలని చెప్పారు. తరువాతప్రభుత్వ పాఠశాలల్లో తక్కువ వేతనాలతో కష్టపడి పనిచేస్తున్న ఆయాలు, స్వీపర్ల హక్కులను సాధించడానికి ఈ మహాసభ కీలకంగా ఉండబోతోంది. అందువల్ల ప్రతి ఒక్కరు ఈ మహాసభకు తప్పకుండా హాజరై ఏకతా శక్తిని ప్రదర్శించాలి"అని అన్నారు.మండలంలోని అన్ని గవర్నమెంట్ స్కూల్స్‌లో పనిచేస్తున్న స్వీపర్లు, ఆయాలు ఈ మహాసభను జయప్రదం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆయాలు కుమారి, సూరమ్మ పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి..... డాక్టర్ బాబు.

**రుద్రవరం.పల్లె వెలుగు :**

విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డాక్టర్ బాబు తెలిపారు. గురువారం నరసాపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని ఆహారమును నమిలి మింగాలని అలాంటప్పుడే రక్తహీనత ఉండదని



అన్నారు. వర్షాకాలంలో వచ్చే జలుబు, దగ్గు, జ్వరము ,వాంతులు, విరేచనాలు, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులకు ఎత్తు, బరువు ,హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. రక్తహీనత



వల్ల నష్టాలను కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రామలక్ష్మి, ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూపర్వైజర్ భూలక్ష్మి, ఎమ్మెల్ హెచ్పి నిరీక్షణ, హెల్త్ అసిస్టెంట్ భాష ,ఆశ కార్యకర్త శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్నర్షిప్ విధానాన్ని రద్దు చేయాలి..



**కోసిగి, నవంబర్ - 06 (పల్లె వెలుగు):**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏపీ మోడల్ స్కూల్ సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మహిళా కన్వీనర్స్ రేఖ సంగీత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు తలపెట్టిన బస్సు జాత ఈ నెల10 తేదీన కర్నూలు నగరానికి చేరుతుందని ఆరోజు జరుగు మహాసభ సదస్సును జయప్రదం, చేయడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని బస్సు జాతను జయప్రదం చేయాలని, పిలుపునిచ్చారు అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కృష్ణమూర్తి,వనూర్ వలి,రాధ,అంజలి,రాణి,ఆదిమూర్తి,వంశీ,తేజ,శ్రీరామ్,సోమశేఖర్,సిద్ధలింగప్ప,వెంకటస్వామి,అరవింద్,యువరాజ్,మల్లికార్జున,అనిల్ కుమార్,రెడ్డి,వివేకనందరెడ్డి,నాయుడు,గణేష్,విద్యార్థులు తదితరులు





పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఏ. ఓ లు, వి ఆర్ ఓ ల నిర్లక్ష్యానికి, రైతులు లబో దిబో సిపిఐ ఆగ్రహం





**బద్వేల్ నవంబర్ 6 (పల్లె వెలుగు )**

పంట నమోదు చేసిన, చేయకపోయినా రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి సిపిఐ డిమాండ్

నష్టపరిహారం చెల్లించకపోతే రైతుల ఆత్మహత్య కు ప్రభుత్వం భాధ్యత వహించాలి,( సిపిఐ)ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ అధికారులపై మండిపాటు బద్వేల్ నియోజకవర్గం లోని పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు, రూరల్ కార్యదర్శి ఇమ్మానియేలు, సిపిఐ బృందంతో రెవిన్యూ డివిజనల్ ఏవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ మెంత తుఫాను వలన బద్వేల్ నియోజకవర్గం లో అగ్రికల్చర్ ఏవోలు, రెవెన్యూ విఆర్వోలు, రైతుల వద్దకు వెళ్లి%శ్రీ% ఏ ఏ పంటలు ఎంత మోతాదులో నష్టమైనాయి, ఏ రైతు పంట నష్టమైనది అని సమగ్రంగా రైతుల వద్దకు వెళ్లి విచారించిన అధికారులు కరువయ్యారని , వారి నిర్లక్ష్యానికి నిదర్శనం ఈరోజు పంటలు నమోదు చేయడంలో పోరుమామిళ్ల మండలంలోని పెద్ద చెరువు కింద వందలాది మంది రైతులకు ఒక్కరికి కూడా నమోదు చేయకపోవడం, రాజసాహెబ్ పేట గ్రామం నుండి కవలకుంట్ల వరకు మొక్కజొన్న పంట పూర్తిగా, కాసిం పీరా పసుపు పంట పూర్తిగా నీట మునిగి కుళ్ళిపోయి, ఆకులు మొత్తం పాచిపోవడం జరిగింది ,కాశి నాయన మండలంలో కొన్ని పంటలకు మాత్రమే ఈ క్లాస్ చేయడం,, కొన్ని పంటలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. పై అధికారులు మాకు నష్టపరిహారం చేయమని చెప్పలేదు, చెప్తే చేస్తామని నిర్లక్ష్యం గా మాట్లాడడం చాలా బాధాకరం. 300 ఎకరాలు కె.వి పులి రైతు పూర్తిగా నష్టం, అరటి, పత్తి మినుము పంటలు నష్టం జరిగిందని, బద్వేలు,అట్లూరు, గోపవరం, మండలంలో వరి, పండ్ల తోట పంటలు కాయలు పూర్తిగా నల్లగా, మచ్చలు రావడం, కుళ్ళిపోవడం జరిగిందని, బి కోడూరు మండలంలో రైతులు వరి, దానిమ్మ, పంటలు నష్టం జరిగిందని, కలసపాడు మండలంలో తెల్లపాడు దూలం వారి పల్లె గ్రామాలలో మొక్కజొన్న, వరి,మిరప పంటలు దెబ్బ తిన్నాయని, ఈ విధంగా నియోజకవర్గంలోని నష్టపోయిన రైతాంగానీకి పంట నమోదు చేసిన, చేయకపోయినా పరిహారం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులతో జిల్లా కలెక్టర్ కార్యాలయన్నీ ముట్టడి చేసి రైతుకు న్యాయం జరిగే పోరాటం చేస్తామని అధికారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ , విజయమ్మ, సిపిఐ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటేష్ సుధాకర్ తిరుమల ప్రసాద్ హరి ఎబిరం బాలయ్య శీను కొరియన్ ప్రసాద్ మునెమ్మ రైతులు పాల్గొన్నారు.

## 1500 ఎకరాల్లో వరి పంట నష్టం.

మహానంది, పల్లె వెలుగు



మహానంది మండలంలో మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు 15,005 ఎకరాల్లో వరి పంట నష్టం వాటిల్లినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట దెబ్బతినిందని గ్రామాల్లోని వ్యవసాయ శాఖ సిబ్బంది ఫీల్డ్ లెవెల్లో పరిశీలించి నివేదికలు అందజేయడం జరిగిందన్నారు. వీటన్నింటిని ఉన్నత స్థాయి అధికారులకు పంపడం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సహకారాలు అందజేస్తుందన్నారు. ఉన్నత స్థాయి అధికారులు కూడా చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారని అపోహలు వీడాలని రైతులకు సూచించారు.

## వరి కోతలు కనుగొనముగా దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



వరి కోతలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమయానికి ఏర్పాటు చేసి, రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్ అధికారులను ఆదేశించారు.
గురువారం జేసీ ఛాంబర్ లో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి ఏ ఓ, డీఎస్ఓ, పిడి డిఆర్డిఏ , ఏడియం, డి ఎం మార్క్ఫెడ్ , ఏసీ లీగల్ మెట్రాలజీ, డిటిసి, డి సి ఓ, డి సి ఎం ఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్ మాట్లాడుతూ గ్రేడ్–ఎ రకం వరికి క్వింటాల్‌కు రూ.2389/- మరియు కామన్ రకం వరికి రూ.2369/- చెల్లించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో బరువుమాపు పరికరాలు, తడిమాపు యంత్రాలు, తాగునీటి సదుపాయం, నీడ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, రైతులకు ఎం ఎస్ పి కంటే తక్కువ ధర చెల్లింపులు జరగకుండా కఠినంగా పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

## బాలల సంరక్షణ కేంద్రాల్లో లోపాలు: జేజే చట్టం అమలు తప్పనిసరి!

## మూడు రోజుల సమగ్ర తనిఖీ పూర్తి: కర్నూలు డీఎల్ఐసీ కీలక సూచనలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాల పనితీరుపై జిల్లా స్థాయి ఇన్స్పెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల సమగ్ర తనిఖీ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది.
జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమీర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. బాలల సంరక్షణలో నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకత మెరుగుపరచడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. ఆరు కేంద్రాల్లో లోపాలు గుర్తింపు

ఈ తనిఖీల్లో కమిటీ సభ్యులు మొత్తం ఆరు బాలల సంరక్షణ సంస్థలను సందర్శించారు. వీటిలో పెద్దపాడు ప్రభుత్వ బాలికల గృహం, కర్నూలులోని ప్రభుత్వ బాలుర పరిశీలనా గృహం, సి. క్యాంప్‌లోని శిశు గృహం (ప్రత్యేక దత్తత సంస్థ), గార్గేయపురం వద్దనున్న ఇన్ఫెంట్ జీసస్ హోమ్ ఫర్ గర్ల్స్, ఇన్ఫెంట్ జీసస్ హోమ్ ఫర్ బాయ్స్, పత్తికొండ ప్రభుత్వ బాలికల గృహం ఉన్నాయి. పిల్లలకు అందిస్తున్న ఆహారం, నివాసం, విద్య, ఆరోగ్య సంరక్షణ, వినోదం, మానసిక శ్రేయస్సు వంటి కీలక అంశాలపై కమిటీ విపులమైన సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా పలు కేంద్రాల్లో రికార్డుల నిర్వహణలో, సిబ్బంది పర్యవేక్షణలో పలు లోపాలు ఉన్నట్లు కమిటీ గుర్తించింది. నిర్లక్ష్యం సహించబడదు: డీఎల్ఐసీ కన్వీనర్

ఈ సందర్భంగా డీఎల్ఐసీ కన్వీనర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ టి. శారద మాట్లాడుతూ, "పిల్లల సంరక్షణ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వంటివి. వీటిలో నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకత తప్పనిసరి. ఈ తనిఖీ ద్వారా గుర్తించిన లోపాలపై నివేదికను సిద్ధం చేసి త్వరలో ఉన్నతాధికారులకు సమర్పిస్తాము. పిల్లల భద్రత, సంక్షేమంపై ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదు," అని స్పష్టం చేశారు. సంబంధిత సంస్థల నిర్వాహకులు మరియు సిబ్బంది జువెనైల్ జస్టిస్ చట్టం (జేజే యాక్ట్) ప్రకారం మార్గదర్శకాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని కమిటీ సభ్యులు గట్టిగా సూచించారు. ఈ తనిఖీలు జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాల పనితీరును, పిల్లల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని అధికారులు తెలిపారు. తనిఖీల్లో పాల్గొన్న బృందం

ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎల్ఐసీ కన్వీనర్ టి. శారద (జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్) తో పాటు కమిటీ సభ్యులుగా కె. మధు సుధాకర్ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు), ఎస్. మాధవి (జువెనైల్ జస్టిస్ బోర్డ్ సభ్యురాలు), రాయపాటి శ్రీనివాస్ (ఎన్జీవో లయన్), డాక్టర్ మంజుష (తాండ్రపాడు మెడికల్ ఆఫీసర్), కె. చంద్రశేఖర్ (సైకాలజిస్ట్), ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇన్స్టిట్యూషనల్ కేర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం గ్రామంలో. దమ్మనపల్లి. కొర్రపాటి పల్లి





గ్రామ పంచాయతీలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజలు పాల్గొన్నారు

పోరుమామిళ్ల నవంబర్ 6 (పల్లె వెలుగు )

పిలుపుమేరకు సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు మరియు స్థానిక జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు చేను రాజశేఖర్ స్థానిక ఎంపీటీసీ వెంకటేశ్వర్లు. సీతారాం రెడ్డి. ముని రెడ్డి. కృష్ణారెడ్డి. ఎల్ ఓబయ్య.(%జీఎ%)డాక్టర్ బాబు. ఆంథోనీ. శివయ్య. పిరయ్య. ప్రసాద్. బాలుడు. వెంకటసుబ్బారెడ్డి. ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీని తీసుకువచ్చి సామాన్య ప్రజలకు సూపర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం అందే విధంగా చేయడం జరిగిందని ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో మంజూరు చేసి అందులో ఐదు మెడికల్ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని మరో రెండు మెడికల్ కళాశాలలో నిర్మాణాలు పూర్తి చేసి ఎలక్షన్ కోడ్ వల్ల ప్రారంభించలేకపోయారని మిగతా మెడికల్ కళాశాలలో వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని చంద్రబాబు గారు వచ్చిన తర్వాత 17 మెడికల్ కళాశాలలో తన అన్యులకు అప్పనంగా అందించేదానికి చేస్తున్నారని కావున ప్రజలందరూ భవిష్యత్తులో మన పిల్లలు డాక్టర్ చదువుకునే దానికి డబ్బులు ఉన్నవాళ్లే చదివే పరిస్థితి వస్తుందని కావున ఈ ప్రజా ఉద్యమాన్ని కోటి సంతకాల విజయవంతం చేయాలని కోటి సంతకాలు అయిన తర్వాత రాష్ట్ర గవర్నర్ గారికి వైయస్సార్ పార్టీ తరఫున తమ నిరసన గలాన్ని వినిపించడం జరుగుతుందని నాగార్జున రెడ్డి గారు తెలిపారు

# తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. సిపిఐ నిరసన ధర్నా

పోరుమామిళ్ల నవంబర్ 6 (పల్లె వెలుగు)

పంట నమోదు గడువును పొడిగించాలి. రైతులను ఆదుకోవాలి సిపిఐ : మండలంలోని ప్రతి రైతు కు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి బి రవికుమార్. మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ. ప్రభుత్వాలపై మండిపడ్డారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపుమేరకు

పోరుమామిళ్ల మండలం రాజసాహెబ్ పేట,గ్రామానికి చెందిన రైతు కాసిం వల్లి నీట మునిగి కుళ్ళిపోయిన పసుపు పంటను , వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటను, రంగసముద్రం పంచాయతీలో గుర్రప్ప గారి పల్లె గ్రామానికి చెందిన, పోరుమామిళ్ల కిషోర్ కు చెందిన రోడ్డుపై గుర్రప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఆరబెట్టుకొని అమ్మేందుకు సిద్ధంగా ఉన్నా 170 క్వింటాలకు




గాను 70 క్వింటాలు మొక్కజొన్న విత్తనాలు సగిలేరు నదిలోకి కొట్టుకొని పోవడం జరిగింది. మొంతా తుఫాను వలన కురిసిన వర్షానికి అరటి చెట్లు నేలకు పడిపోవడం జరిగిందని, పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, ఒక ఎకరానికి 50 వేల నుండి 70 వేల వరకు పెట్టుబడులు రైతుకు సహాయం చేయాలని,మొంత తుఫాను వలన దెబ్బతిన్న పంటలు నమోదు చేయడానికి ప్రభుత్వం ఒకరోజు మాత్రమే గడువు విధించడం దుర్మార్గమని, పంటలు దెబ్బతిన్న రైతులందరూ తమ పంటలను నమోదు చేసుకునేందుకు గడువు పెంచాలని ఈ క్రాప్ తో సంబంధం లేకుండా దెబ్బతిన్న పంటలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) పోరాటాలకు, ఆందోళనలకు సిద్ధమని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. ఏరియా కార్యవర్గ సభ్యుడు జాకోబ్ ఏఐటీయూసీ. మండల కార్యదర్శి సఫా గారు. అధ్యక్షులు పీ రయ్య. శ్రీనివాసులయ్య అస్సాన్వలి షాహిదా గురమ్మ జ్యోతి విశ్వాసమా బాలమ్మ. వెంకటసుబ్బయ్య భాష. నారాయణ. కాసిం పీరా. విష్ణు. రామసుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల టౌన్ తంబాబా వీధిలో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం

పోరుమామిళ్ల నవంబర్ 6 (పల్లె వెలుగు)

కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ గార్లు సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదగా ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్సీ గారు ఎమ్మెల్యే గార్లు మాట్లాడుతూప్రజా వైద్యం ప్రజల హక్కు అనే నినాదంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల ప్రజా ఉద్యమం" ప్రారంభించింది. ప్రజారోగ్య రంగాన్ని చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆరోపిస్తూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సంస్కరణలను రద్దు చేసి, ప్రజలకు ఉచిత వైద్యం అందించే ప్రభుత్వ ఆస్పత్రులను, మెడికల్ కాలేజీలను ప్రైవేటు బినామీలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విమర్శిస్తోంది.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019%–%24 మధ్య రాష్ట్ర వైద్యరంగాన్ని సువర్ణ యుగంలోకి తీసుకెళ్లిందని పార్టీ పేర్కొంది. రూ.9,480 కోట్లతో 7 కొత్త మెడికల్ కాలేజీలు, 10,032 విలేజ్ క్లినిక్స్, 528 అర్బన్ క్లినిక్స్, 125 పీహెచ్‌సీలు, 168 సీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రుల బలోపేతానికి భారీగా నిధులు ఖర్చు చేశారు. 5 కొత్త గిరిజన మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు, పలాసలో కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, 5 సూపర్ స్పెషాల్టీ బ్లాక్స్, 6 క్యాన్సర్ సెంటర్లు, 3 హార్ట్ హబ్‌లు, 108%–%104 సర్వీసులకు వందలాది వాహనాలు వంటి కార్యక్రమాలు ప్రారంభించారు. ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం, ఆరోగ్య ఆసరా పథకం ద్వారా పేషెంట్లకు ఆర్థిక సహాయం, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా



కోట్ల మందికి సేవలు అందించటం వంటి సంస్కరణలు అమలు చేశారు.

1923 నుండి 2019 వరకు రాష్ట్రంలో కేవలం 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నప్పటికీ, వైయస్ జగన్ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ అనే సంకల్పంతో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్థాపించింది. విజ్ఞానగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో కాలేజీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. పాడేరు, పులివెందుల కాలేజీలు కూడా పూర్తయ్యాయి. ఈ కాలేజీల వల్ల జిల్లాల వారీగా సూపర్ స్పెషాల్టీ వైద్యం అందుబాటులోకి వచ్చింది, %వీదీదూ% సీట్లు 2,390 నుండి 4,910కి పెరిగాయి. పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం, విద్య అందే మార్గం ఏర్పడింది.

అయితే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణ ప్రకారం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని నిలిపివేసి, వాటిని ప్రైవేటీకరించే కుట్ర పన్నింది. 2025 జనవరి 23న జారీ చేసిన జీవో ద్వారా మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుకొండ వంటి పది కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని నిర్ణయం తీసుకుంది. ఈ చర్య వల్ల ప్రజారోగ్య రంగం పూర్తిగా దెబ్బతింటుందని పార్టీ హెచ్చరించింది. ప్రైవేటీకరణ వల్ల వైద్య సేవలు





ఖరీదవుతాయి, పేదలకు అందుబాటులో ఉండవు, ప్రజా వైద్యాన్ని వ్యాపారంగా మార్చి ప్రజలను దోపిడీ చేసే ప్రమాదం ఉందని పార్టీ పేర్కొంది. కోవిడ్ సమయంలో ప్రభుత్వ ఆస్పత్రులే ప్రజలకు ఆధారమయ్యాయని, అప్పుడు ప్రైవేట్ ఆస్పత్రులు బాధ్యత తీసుకోలేదని గుర్తు చేసింది. అంతేకాక, టీడీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి, రూ.3,800 కోట్ల బకాయిలు వదిలిందని, ఆరోగ్య ఆసరా, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, విలేజ్ క్లినిక్స్, 108%–%104 సర్వీసులను కూడా బలహీనపరచిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. ప్రజా వైద్యం ప్రజల హక్కు, ప్రజల ఆస్తి అని, దీన్ని ప్రైవేటీకరించే కుట్రకు ప్రతిఘటించేందుకు ప్రతి పౌరుడు చైతన్యవంతుడై ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని పార్టీ పిలుపునిస్తోంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాజీవ్ భాష, గాజుల పల్లె రవిచంద్ర రెడ్డి, వారితోపాటు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 17 మందికి భారీ జరిమానా

**ఒక్కొక్కరికి రూ. 10 వేలు ఫైన్: కోర్టులో హాజరుపరిచిన కర్నూలు ట్రాఫిక్ పోలీసులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :

మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల కర్నూలు పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలు, డీఎస్పీ బాబు ప్రసాద్ ఉత్తర్వుల మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తున్నారు.

ఈ తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.రూ. 1.70 లక్షల జరిమానా:కర్నూలు %జేఖీజవీ% కోర్టు (జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు) డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కీలక తీర్పు ఇచ్చింది. నిబంధనలు ఉల్లంఘించిన 17 మందికి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. ఈ మొత్తం జరిమానా విలువ రూ. 1 లక్ష 70 వేలు.ఈ వివరాలను కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు చట్టాలను గౌరవించి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## గూడూరు నూతన ఎస్సై కలిసిన విలేకరులు



గూడూరు పల్లెవెలుగు నవంబర్ 6

గూడూరు పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ను హనుమంత రెడ్డి గూడూరు విలేకరులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో దౌలత్ వార్త విలేఖరి జేఏసీ యూనియన్ అధ్యక్షుడు శరత్ కుమార్ సూర్య విలేకరి జేఏసీ యూనియన్ ఉపాధ్యక్షుడు గౌరవ సభ్యులు మహబూబ్ బాషా యువజన గళం విలేకరి అబ్దుల్ లతీఫ్ విన్నపం విలేకరి ఇస్మాయిల్ పబ్లిక్ వాయిస్ విలేఖరి షేక్షావలి ఆంధ్ర అక్షర విలేకరి రాజశేఖర్ పల్లెవెలుగు రిపోటర్ ఈషాక్ కందన ఓలు విలేఖరి పాల్గొన్నారు.

## గూడూరు ఎస్సైగా హనుమంత రెడ్డి

గూడూరు పల్లెవెలుగు నవంబర్ 6



గూడూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చెప్పట్టిన హనుమంత్ రెడ్డి ప్రస్తుతం స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ చిరంజీవిని జిల్లా ఎస్పీ కర్నూలు రేంజ్ కి విఆర్ కు బదిలీ కాగా . కోసిగి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన హనుమంత్ రెడ్డి గురువారం గూడూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన్నారు హనుమంత రెడ్డి మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు చోరీలు,జూదం, బెట్టింగ్ లు,పేకాట,తదితర వాటి నియంత్రణపై ఉక్కు పాదం మోపుతామన్నారు. నాటు సారా తయారీ, బెల్ట్ షాపుల నిర్వహణ చేపట్టే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు

## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు

కర్నూలు పల్లె వెలుగు క్రైమ్ నవంబర్



కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 112 గాని లేదా డయల్ 100 గాని సమాచారం అందించాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.



## నంద్యాల జిల్లా వ్యాప్తంగా కొనసాగుచున్న స్పెషల్ డ్రైవ్.





**జిల్లా వ్యాప్తంగా వాహనాలపై ముమ్మర తనిఖీలు....రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మరియు మోటారు వాహన చట్టాన్ని అమలు చేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల అధికారులు వారి సిబ్బంది సహాయంతో ముమ్మరంగా వాహనం తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా పోలీసు అధికారులు మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై అనగా వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు లేకున్నా, డ్రైవింగ్ లైసెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ ,మైనర్ డ్రైవింగ్, వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకున్నా, త్రిబుల్ రైడింగ్ మొదలగు నిబంధనలు ఉల్లంఘించిన సుమారు 629 మందిపై కేసులు నమోదు చేసి 2,03,290/-రూపాయలను జరిమాన విధించడం జరిగింది.అనంతరం పోలీసు అధికారులు జరిమానలు విదించడంతో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించడం జరిగింది.రోడ్డు మీద ఒక్కరు చేసే తప్పు, పక్కవారికి ప్రాణాపాయం కలిగించొచ్చు. హెల్మెట్ ధరించటం కేవలం చట్టానికి లోబడే కాదు %-% అది మన భద్రత కోసం, మన కుటుంబాల భద్రత కోసం,

మితి మీరిన వేగం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్స్ %-% ఇవన్నీ ప్రమాదాలకే కాదు, ప్రాణ నష్టం వరకు తీసుకెళ్లే మార్గాలు అని హెచ్చరించారు.

**పోలీసు అదికారుల సూచనలు.**

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి %-% శిరో భారం కాదు రక్షణ కవచం.

డ్రైవింగ్ చేసేటపుడు వాహన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలి.

సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. మైనర్ లు డ్రైవింగ్ చేయరాదు.



రాంగ్ రూట్స్ లో ప్రయాణించరాదు.

వాహనాలను కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి.

త్రిబుల్ రైడింగ్ తప్పు..ప్రమాదకరం.

వేగం కన్నా ప్రాణం మిన్న అన్న సూత్రాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

రోడ్డు దాటే సమయంలో రెండు వైపులా గమనిస్తూ, అప్రమత్తంగా ఉంటూ దాటాలి.

మహిళలు బైకుపై ప్రయాణించే సమయంలో చున్నీ లేదా చీర కొంగు వీల్ కు చుట్టుకునే ప్రమాదం ఉంది కనుక తగిన జాగ్రత్త వహించాలి.

ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలు పాటించేలా అవగాహన పెంపొందించాలి.

జీవితం విలువైనది. ఒక్క క్షణపు నిర్లక్ష్యం, జీవితాంతం బాధను మిగల్చవచ్చు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగస్వాములవ్వాలని పోలీసు అదికారులు సూచించారు.

## బాలల సంరక్షణలో లోపాలు: జేజే చట్టం అమలు తప్పనిసరి






**కర్నూలులో బాల్య వివాహాలపై అవగాహన, సంరక్షణ కేంద్రాల తనిఖీ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు జిల్లాలో బాలల సంక్షేమం, భద్రతకు సంబంధించి జిల్లా యంత్రాంగం రెండు కీలక కార్యక్రమాలను చేపట్టింది.

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమీర్ ఆదేశాల మేరకు, జిల్లా స్థాయి ఇన్స్పెక్షన్ కమిటీ (%ఙూ×జ%) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగిన బాలల సంరక్షణ కేంద్రాల సమగ్ర తనిఖీ గురువారం ముగిసింది. ఈ తనిఖీల్లో ఆరు ప్రభుత్వ, ప్రైవేటు కేంద్రాలను పరిశీలించారు. కమిటీ సభ్యులు బాలలకు అందిస్తున్న ఆహారం, ఆరోగ్యం, విద్య వంటి అంశాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా, పలు కేంద్రాల్లో రికార్డుల నిర్వహణలో, సిబ్బంది పర్యవేక్షణలో లోపాలు ఉన్నట్లు కమిటీ గుర్తించింది. సంస్థల నిర్వాహకులు జువెనైల్ జస్టిస్ చట్టం (జేజే యాక్ట్) మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కమిటీ సూచించింది. డీఎల్ఐసీ కన్వీనర్ టి. శారద మాట్లాడుతూ, గుర్తించిన లోపాలపై నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని, బాలల భద్రతపై నిర్లక్ష్యం సహించబడదని స్పష్టం చేశారు.

మరోవైపు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మునగగలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే అనారోగ్య సమస్యలు, మాతృ-శిశు మరణాల ప్రమాదాన్ని సామాజిక కార్యకర్త యన్. నరసింహులు వివరించారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండకుండా వివాహం చేస్తే, బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా ఉంటుందని హెచ్చరించారు.విద్యార్థినులు ఆపదలో ఉన్నప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 ను ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ రెండు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి, లోపాలను సరిదిద్దడం ద్వారా జిల్లాలో బాలల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

## కేడిసిసిబి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి కలిసిన బెస్తా మత్స్యకారులు

సి బెళగల్ పల్లెవెలుగు నవంబర్ 6:

గురువారం సి.బెళగల్ మండలంతెలుగుదేశం పార్టీ నాయకుల విష్ణువర్ధన్ రెడ్డి కలిసి తుంగభద్ర నది నుండిసి బెళగల్ చెరువుకు కొత్త పైప్ లైన్ కావాలని అడిగారు అలాగే మండలంలోని బెస్తా మత్స్యకారులు సుమారు100మంది పైగా డి విష్ణువర్ధన్ రెడ్డి నివాసం దగ్గరికి వెళ్లి సి.బెళగల్ చెరువు సుమారు1150ఎకరాలు ఉన్న చెరువుని నీటిని నిండుగా నింపినందుకు డి విష్ణువర్ధన్ రెడ్డి పూల వేసి కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే వాళ్ళ సమస్యలు తెలియజేస్తూ సి.బెళగల్ గ్రామంలో450కుటుంబాల మత్స్యకారులు



ఉన్నారంటూ మాకు ఒక కళ్యాణ మండపం కావాలని విష్ణువర్ధన్ రెడ్డి కోరారు అందుకు ఆయన స్పందిస్తూ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలియజేస్తూ కచ్చితంగా బెళగల్ గ్రామంలో మత్స్యకారులకు కళ్యాణ మండపం శాంక్షన్



చేపిస్తామని విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలియజేశారు ఇందులో భాగంగా ఎంపీటీసీ ఈరన్నగౌడ్%వీ% ధనంజయ్ చికెన్ ఈరన్న గోవిందు గౌసు భీమన్న వీరేష్ కేశవులు రామకృష్ణ మత్స్యకారుల సంఘంనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబద్ధతకు నిదర్శనం : ఉపాధ్యాయుడు ఆదిశేషారెడ్డి సేవలకు ఘన సన్మానం



**పోరుమామిళ్ల, నవంబర్ 7( పల్లె వెలుగు ):**

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకొని ఆకాశదీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఉభయదారులుగా బొల్లు రామ్మోహన్ దంపతులు (ధర్మపత్ని పార్వతి) కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వారికి విశేషమైన అర్చనాది కైంకర్యాలు నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు మాట్లాడుతూ, "ఆకాశదీపం దర్శించడం వల్ల తల్లిదండ్రుల ఆశీస్సులు, దేవదేవుని అనుగ్రహం లభిస్తాయి. వంశవృక్షం అభివృద్ధి చెందుతుంది" అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కత్తెరగండ్ల సత్యనారాయణ రెడ్డి, చిలేకాం పల్లె నాగేశ్వర్ రెడ్డి, ద్వారకాచర్ల విజయభాస్కర్ రెడ్డి, గొంగల్ రెడ్డి రామిరెడ్డి, ఆలమూరి మురళి, తులసి సుబ్బయ్య, మద్దు శ్రీకాంత్, చిన్ని సునీల్ శ్రేష్టి, కత్తెరగండ్ల శ్రీను తదితరులు పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## నంద్యాల జిల్లా వాసులకు రైల్వే శాఖ శుభవార్త.



నంద్యాల మీదుగా శబరిమల కు 10 స్పెషల్ రైళ్లు.
నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా వాసులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, నంద్యాల మీదుగా కేరళలోని శబరిమలైకి10 స్పెషల్ ట్రైన్లు దక్షిణ మధ్య రైల్వేశాఖ ఏర్పాట్లు చేసినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం తెలిపారు.

తన విన్నపం మేరకు మచిలీపట్నం నుండి కొల్లంకు 5 స్పెషల్ రైళ్లు, కొల్లం నుండి నంద్యాల వైపు 5 స్పెషల్ ట్రెయిన్లు నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ అధికారులు అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. నంద్యాల నుండి బనగానపల్లి మీదుగా డిసెంబర్, జనవరి నెలలో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయని, నంద్యాల పార్లమెంటు పరిధిలోని అన్ని చోట్ల భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించాలనీ అయ్యప్ప భక్తులు ఈ రైళ్ల సేవలను ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

రైలు నెంబర్ 07103 మచిలీపట్నం- కొల్లం ప్రతి శుక్రవారం డిసెంబర్ నెలలోని 5,12,19, జనవరి 9,16 తేదీలలో మచిలీపట్నం నుండి బయలుదేరి నంద్యాలకు రాత్రి 8:40 కు కొల్లం కు బయలుదేరుతుందని, రైలు నెంబర్ 07104 డిసెంబర్ 7,14,21 జనవరి 11,18 తేదీలలో ప్రతి ఆదివారం కొల్లం నుండి ఉదయం 2:30 కు బయలుదేరి మరుసటి రోజున నంద్యాలకు ఉదయం 3:20 కు చేరుకుంటుందని ఆమె అన్నారు. అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా ప్రజలకు నంద్యాల పార్లమెంట్ లో ఏర్పాటు చేసిన ఈ 10 స్పెషల్ రైళ్లకు కేంద్ర రైల్వే అధికారులు అనుమతి ఇచ్చినందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ధన్యవాదములు తెలిపారు.

## మట్కా రైటర్, టెట్రా ప్యాకెట్లు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్...



**- ఆ వ్యక్తితో వెయ్యి రూపాయల నగదు, 30 టెట్రా ప్యాకెట్లు స్వాదీనం.**
**- పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి వెల్లడి...**

( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం నవంబర్ 06 :- మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామం నందు మట్కా రాస్తు, టెట్రా ప్యాకెట్లు అమ్ముతున్నటువంటి కురువ మహాదేవ ను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ నిరంజన్ రెడ్డి గురువారం పత్రిక విలేకరులకు తెలిపారు... అరెస్ట్ కాబడిన వ్యక్తి నుండి 1000 రూపాయల నగదు మరియు 30 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ వెల్లడించారు... మండలం పరిధిలో ఎవరైనా మట్కా , గ్యాంబ్లింగ్ మరియు ఇతర ఆసాంఘీక కార్య కలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోనబడునని హెచ్చరించారు...

అలాగే ఎవరికైనా మట్కా గాని, గ్యాంబ్లింగ్ గాని లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం మండల పరిధిలోని ప్రజలకు తెలిస్తే వెంటనే పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ ఎస్సైకి తెలియజేయవలెనని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు...

## విద్యార్థులు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి







**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**జిల్లా ఎస్పీ ఆదేశాలతో కళాశాల, స్కూల్ యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసిన కర్నూలు పోలీసులు .**

**కర్నూలు పల్లెవెలుగు క్రైమ్ నవంబర్**

ఆటోలు, కళాశాల, స్కూల్ బస్సులలో విద్యార్థులను, ప్రజలను పరిమితికి మించి ఎక్కించుకుని ప్రయాణించకూడదు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కౌన్సిలింగ్ చేసిన పోలీసులు. ఆటోలు, స్కూల్, కళాశాల బస్సులు విద్యార్థులు, ప్రజలను ఎక్కించుకుని పరిమితికి మించి ఓవర్‌లోడ్‌తో ప్రయాణించడం చాలా ప్రమాదకరమని ఇది ప్రమాదాలకు దారితీస్తుందని , విద్యార్థులు , ప్రజల భద్రతకు ముప్పు కలిగిస్తుందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గురువారం తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసు అధికారులు ఆయా కళాశాలలు, స్కూల్ యాజమాన్యాలకు పోలీసుల నిబంధనలు, సూచనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని నోటీసులు జారీ చేశారు. ఆటో డ్రైవర్ల కు రహదారి భద్రత నిబంధనల పై పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.

ఆటోలు, స్కూల్, కళాశాల బస్సులలో నిర్దేశిత సంఖ్య కంటే ఎక్కువ మంది ప్రయాణిస్తే, ప్రమాదం జరిగినప్పుడు నష్టం ఎక్కువవుతుందని సూచించారు. ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో ఆటో డ్రైవర్ల కు ట్రాఫిక్ రూల్స్ పై పోలీసులు పలు సూచనలు చేశారు.

స్కూల్ , కళాశాల బస్సులు, ఆటోలు ఓవర్ స్పీడ్ తో వెళ్ళకూడదన్నారు.

ముఖ్యంగా విధ్యార్థులను ఎక్కించుకుని రాంగ్ రూట్ లలో ప్రయాణించ కూడదన్నారు. ఓవర్ టేక్ చేయకూడదన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు.

డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడకాన్ని నివారించాలన్నారు.

ఆటోలను రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని , ఆటోలలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు.

విద్యార్థులను , ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## శిరివెళ్లలో స్వర్ణ పంచాయితీ సేవలు

**-ఈఓ అశ్విని కుమార్**

శిరివెళ్ళ :- మండల కేంద్రంలోని శిరివెళ్ళ మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు స్వర్ణ పంచాయితీ సేవలు త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయని ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనంలో ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరో సేవ అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఆన్‌లైన్ లోనే ఇంటి పన్ను ఇతర టాక్సు లైసెన్సులు అనుమతులు చెల్లించే అవకాశం కల్పించిందని అన్నారు.

ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగకుండా, గ్రామ వార్డు సచివాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా ఆన్‌లైన్‌లోనే ఇంటి పన్ను చెల్లించే




డిజిటల్ సేవలను తీసుకురావాలని ఆదేశించడంతో శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో ఆయా బిల్డింగ్ యజమానుల వివరాలను బిల్డింగ్ కొలతలు అప్రూవల్ పలు రకాల గ్రామపంచాయతీ పన్నుల వివరాలను డిజిటలైజేషన్ 90% పూర్తి చేసామన్నారు. గతంలో నగరాలు, పట్టణాల్లో మాత్రమే ఆన్‌లైన్ ద్వారా ఇంటి పన్ను చెల్లించేవారని ఇకపై పంచాయతీలలో కూడా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్వర్ణ పంచాయతీ విధానంలో ఆన్‌లైన్‌లోనే చెల్లించే అవకాశాన్ని కల్పించిందని. శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో గత కొన్ని రోజులుగా శ్రమిస్తూ అతి తక్కువ సమయంలోనే డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. మొబైల్ ఉంటే చాలు ప్రజలు ఆన్‌లైన్‌లోనే ఇంటి పన్ను కొళాయి పన్ను లైసెన్సులు గ్రామపంచాయతీ ప్రాపర్టీ వేలం పాటలు తదితర దేవతలు ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చు అన్నారు. గ్రామ ప్రజలలో అవగాహన చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఇఓ అశ్విని కుమార్ తెలిపారు.

## తహసీల్దార్ సంతకం కొరకు నిరీక్షిస్తున్న ఓ రైతు బిడ్డ..?

- తహసీల్దార్ కు సంతకాలు చేయడానికి ఎందుకు అంత బేజారు..?
- పొలంలో విద్యుత్ కనెక్షన్ కోసం తహసీల్దార్ సంతకం కొరకు నిరీక్షిస్తున్న ఓ రైతు బిడ్డ...
- రోజు కార్యాలయం చుట్టూ తిరిగిన అర్జీలో తహసీల్దార్ సంతకాలు పెట్టడం లేదని ఆవేదనతో రైతు బిడ్డ...
- తహసీల్దార్ లేకపోతే డిప్యూటీ తహసీల్దార్ ఎందుకు సంతకాలు చేయడం లేదని ప్రశ్న...

( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం నవంబర్ 06 :-

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని తహసీల్దార్ కు సంతకాలు చేయడానికి ఎందుకు అంత బేజారు...

**రైతు బిడ్డ ఆవేదన...**

వివరాల్లోకి వెళ్తే గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన లేట్ ఉప్పర వెంకటేశ్వర్లు, ఉప్పర పద్మావతి దంపతుల కుమారుడు ఉప్పర శ్రీనివాసులు అనే రైతు బిడ్డ తన సొంత పొలంలోని (సర్వే నెం-107,98)లో గల నీళ్ల బావికి విద్యుత్ కనెక్షన్ కోసం తహసీల్దార్ సంతకం కొరకు నాలుగు రోజుల నుండి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నిరీక్షిస్తున్నట్లు తన ఆవేదనను వ్యక్త పరిచారు. నాలుగు రోజుల నుండి రోజు కార్యాలయం చుట్టూ తిరిగిన, తన విద్యుత్ కనెక్షన్ అర్జీలో తహసీల్దార్ సంతకాలు పెట్టడం లేదని తీవ్ర ఆవేదనతో ఆ రైతు బిడ్డ స్థానిక విలేకరులతో వాపోయాడు... తన పొలంలోని విద్యుత్ కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న తన అర్జీలో సంతకం పెట్టమని



కార్యాలయంలోని తహసీల్దార్ (గీత ప్రియదర్శిని)గారి దగ్గరకు వెళ్తే, ఇప్పుడు పంట పొలాలు ఉన్న పొలంలో విద్యుత్ కనెక్షన్ ఎందుకు, ఇప్పుడు వర్షా కాలం విద్యుత్ కనెక్షన్ తీసుకొని ఏంచేస్తావ్, ఎండ కాలమప్పుడు సంతకం చేస్తాలే అని బేజారుతో తహసీల్దార్ చెప్పిన మాటలివి... సంతకం కోసం ఇచ్చిన అర్జీని తహసీల్దార్ సంతకం చేయకుండా వెనుకకు పంపించడం జరిగిందని ఆ రైతు బిడ్డ నిరాశతో తన గోడును చెప్పుకొచ్చాడు. సంతకం కోసం మళ్ళీ కార్యాలయానికి వెళ్తే తహసీల్దార్ ఆఫీసుకు రాలేదని అక్కడి అధికారులు చెప్పడంతో డిప్యూటీ తహసీల్దార్ అయినా లలిత కుమారి గారి దగ్గరకు వెళ్లి సంతకం చేయమని అడిగితే ఆమె నేను సంతకం చేయను సోమవారం తహసీల్దార్ మేడం వస్తారు అప్పుడే వచ్చి సంతకం చేయించుకోండి అనడంతో మరల కార్యాలయం




నుండి వెనుదిరిగిరావడం జరిగిందని ఆ రైతు బిడ్డ వెల్లడించారు. తహసీల్దార్ లేకపోతే డిప్యూటీ తహసీల్దార్ ఎందుకు సంతకాలు చేయడం లేదని ఆ రైతు బిడ్డ ప్రశ్నించడం జరిగింది... మా పెద్దకడుబూరులో ఉన్న తహసీల్దార్ కార్యాలయానికి ఉన్నత అధికారులు పర్యవేక్షించి, ఇలా వివిధ రకాల సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారం జరిగేలా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని ఆ రైతు బిడ్డ కోరడం జరిగింది... ఇప్పటికైనా సంభందిత ఉన్నత అధికారులు ఎవరైనా ఈ తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి, కార్యాలయంలోని నిర్లక్ష్యపు సిబ్బందిపై వేటు వేస్తారో లేదోనని వేచి చూడాలి...

## పరిమితికి మించి వెళ్తున్న కూలీలు, విద్యార్థుల ఆటోలపై కేసు నమోదు.

**- ఆర్టీఓ నిభందనలు ఉల్లంగించిన 5మంది ఆటో డ్రైవర్లపై కేసు నమోదు...**
**- పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి వెల్లడి...**



( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం నవంబర్ 06 :- గురువారం మండల పెద్దకడబూరు పరిధిలోని వివిధ గ్రామలలో ఆటోలలో అధిక మొత్తంలో పరిమితికి మించి కూలీలను మరియు విద్యార్థులను తీసుకోని వెళ్తున్న ఐదు ఆటోలను సీజ్ చేయడం జరిగిందని స్థానిక ఎస్ఐ నిరంజన్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు... ఆటో డ్రైవర్లు వారి ఆటోలపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు అందరూ వారి త్రివిలర్ ఆటో వాహనాలలో పరిమిత సంఖ్యలో మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని, అతి వేగంతో రోడ్డుపై ప్రయాణం చేయరాదనీ, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని భాధ్యత డ్రవర్లపై ఉందని ఆటోవాలకు హెచ్చరించారు. పరిమితికి మించి ఎక్కువ సంఖ్యలో ఆటోలలో ప్రయానికులను ఎక్కించుకొని పోయే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఆర్టిఓ నిభందనలను ప్రతి ఒక్క డ్రైవర్ కూడా పాటించాలని, నిబంధనలు ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు...

## వైయస్సార్ విద్యార్థి విభాగం భవిష్యత్తులో,,,,,

**నందవరం పల్లె వెలుగు నవంబర్ 6:**

పై జగన్మోహన్ రెడ్డితో తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ఆర్ విద్యార్థి విభాగ నేతలతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ %జజుజ% సభ్యులు మాజీ ఎమ్మెల్యే కె, చెన్నకేశవరెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్ కె, జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజవర్గ ఇన్చార్జ్ కె రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకుతాడేపల్లి విద్యార్థి విభాగాల మీటింగ్ కి పాల్గొనడం జరిగింది

ఈ సందర్భంగా విద్యార్థి విభాగ నాయకులు పార్టీ కార్యకలాపాలు, విద్యార్థుల సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై జగన్ మోహన్ రెడ్డి తో చర్చించారువిద్యార్థి విభాగం పార్టీ సిద్ధాంతాలు, వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా మరింత చురుకుగా పనిచేయాలని జగన్ సూచించారుపార్టీ బలోపేతానికి, విద్యార్థి విభాగం సమన్వయానికి, భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనకు దారితీసిందని నాయకులు తెలిపారు వైయస్ఆర్ విద్యార్థి విభాగం ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు బాలరాం యాదవ్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ రెడ్డి,



ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడు కైరవాడి చాంద్ భాష, ఎమ్మిగనూరు నియోజకవర్గ వాలంటీర్ విభాగ అధ్యక్షుడు యస్.కె బాబూలాల్ సోషల్ మీడియా నందవరం మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు

# ప్రాణాలకు భరోసా ఏది?

హైదరాబాద్:

దేశంలోని రోడ్లపై వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. డజన్ల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయి. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ పాపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఎంత? తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరుస బస్సు ప్రమాదాల తర్వాత ఇప్పుడిదే అంశంపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. రహదారుల నిర్మాణాన్ని పంచేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్ఘటనలు జరిగాక, తప్పును ఒకరిపై ఒకరు నెట్టేసుకుంటూ ప్రజల్ని తప్పుతోవ పట్టిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ఎలాంటి ప్రయత్నాలు జరగట్లేదు. బీజాపూర్ జాతీయ రహదారిపై చేవెళ్ల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంతో పాలకుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం స్పష్టంగా ప్రజలకు అర్థమైంది.

ఈ రోడ్డు విస్తరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం శ్రద్ధ పెట్టలేదు. పైపెచ్చు సింగిల్ రోడ్డుగా ఉన్న ఈ జాతీయ రహదారి నిర్వహణలోనూ లోపభూయిష్టంగా ఉంది. రోడ్ల మధ్య, పక్కన పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. వాటిని తప్పించబోయే చేవెళ్లలో టిప్పర్ ఆర్టీసీ బస్సును ఢకొట్టేంది. ఈ ప్రమాదంలో డ్రైవర్లు ఇద్దరూ మరణించారు కాబట్టి, జరిగిన ఘోరానికి బాధ్యత ఎవరు తీసుకుంటారనే ప్రశ్న సహజం. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జాతీయ, రాష్ట్ర రహదారులన్నీ గుంతలమయంగా మారాయి. వాటిని ఎప్పటికప్పుడు పూడ్చివేసి, మరమ్మతులు చేయాలి. ఆ పని ఎవరూ చేయట్లేదు. ఫలితంగా రహదారులు రక్తమోడుతున్నాయి. నేషనల్ క్రైం రికార్ట్స్ బ్యూరో లెక్కల ప్రకారం 2023లో దేశంలో 4,61,312 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వాటిలో 1,72,944 మంది మరణించారు. 4,43,366 మంది క్షతగాత్రులు అయ్యారు. 2024లో 4.73 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే 1.80 లక్షలమంది మరణించారు. క్షతగాత్రుల సంఖ్య దాదాపు 4.50 లక్షలకు పైగానే ఉంది. ఈ మరణాలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత లేదా? ఎవరిపై కేసులు పెట్టాలి. ..ఎవర్ని శిక్షించాలి? అసలు రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులైన కుటుం బాల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్ని ప్రభుత్వాలు ఏమన్నా పట్టించుకుంటున్నాయా? వారెంత దైన్యంగా బతుకుతున్నారో కనీసం గణాంకాలన్నా ఉన్నాయా? అంటే 'లేవు' అనే నిర్లక్ష్య సమాధానమే వినిపిస్తుంది. ఆర్టీసీ వంటి ప్రజా రవాణాను చంపేసీ, రోడ్లపైకి ఇష్టంవచ్చినట్టు ప్రయివేటు వాహనాలకు అనుమతిస్తున్నారు. భారీ వాహనాలకు కనీసం వేగ నియంత్రణలు కూడా లేవు. కొత్త కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తుంటే, అవి తిరిగేందుకు అనువుగా మన జాతీయ, రాష్ట్ర రహదారులు లేవు. అలాం టప్పుడు అనుమతులు ఎలా ఇస్తున్నారనే ప్రశ్నలకు సమాధానాలూ లేవు.

**జాగ్రత్తలు..**

రోడ్లు ప్రమాదాలకు కారణాలు అనేకం. వాహనదారులు సైతం రోడ్డు భద్రతా మార్గదర్శకాలు పాటించాలి. సీట్‌బెల్ట్ పెట్టుకోవడం, వాహనాలకు మధ్య దూరం పాటించడం, సిగళ్ల ఉల్లంఘనకు పాల్పడకుండా ఉండటం, నిబంధనలకు అనుగుణంగా వేగం పాటించడం వంటి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. దానికి తగినట్టు ఆయా రహదారులపై రేడియం హెచ్చరిక బోర్డుల్ని పెట్టాలి.

**ఆర్టీసీ బస్సుల సంఖ్య పెరగాలి**

ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భారీ రోడ్డు నెట్‌వర్క్ వాడుకుంటున్నది. రాష్ట్రంలో ఆర్టీసీని 11 రీజియన్లుగా విభజించారు. ఇందులో 97 డిపోల పరిధిలో 364 బస్టేషన్లు



ఉన్నాయి. ఆర్టీసీబీ అద్దె బస్సులు కలిపి మొత్తం 9,094 బస్సులు ఉన్నాయి ఆర్టీసీ బస్సుల్లో సీటింగ్ కెపాసిటీ ప్రకారం నడిపితే రాష్ట్రంలో ప్రజల అవసరాల కోసం మొత్తం 27 వేల బస్సులు అవసరం. ఏసీ, నాన్ ఏసీ, గ్రామీణ, పట్టణ బస్సులతోపాటు ఎలక్ట్రిక్ బస్సులు ప్రస్తుతం ప్రయాణీకులకు సేవలందిస్తున్నాయి. మొత్తం 3,328 రూట్లల్లో ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నాయి. 11,104 గ్రామాలకు ఆర్టీసీ నెట్‌వర్క్ఉంది. ఇప్పటికీ రాష్ట్రంలో 1701 గ్రామాలకు బస్సులే వెళ్లకపోవడం గమనార్హం. ఆర్టీసీ బస్సులకు 75.89 శాతం ఆక్యుపెన్సీ రేషియా ఉంది. ప్రతిరోజూ 32.02 లక్షల కిలోమీటర్లు తిరుగుతూ 54 లక్షల మంది ప్రయాణీలను తమ గమ్యస్థానాలకు చేరుస్తు న్నాయి. రోడ్ల డిజైన్లు సక్రమంగా లేకపోవడం, భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం, భారీగా ట్రాఫిక్ జామ్‌లు, రన్నింగ్ టైం అంటూ ఆర్టీసీ డ్రైవర్లపై ఒత్తిళ్లు వంటివి ప్రమాదాలకు కారణమ వుతున్నాయి. ఈ సమస్యల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పరిష్కారించాలి. ప్రజలకు మెరుగైన రహదారి ప్రయాణాన్ని అందించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**బ్లాక్ స్పాట్లు**

రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన మూలలు, ఇతర ఇబ్బందులతో కూడిన 930 బ్లాక్ స్పాట్లు ఉన్నాయి. జాతీయ రహదారి 65 (హైదరాబాద్ నుంచి విజయవాడ) పై 17 బ్లాక్ స్పాట్లు ఉన్నాయి. హైదరాబాద్ నుంచి తాండూరు మీదుగా వెళ్లే 163 రహదారిలో 50 భారీ గుంతల్ని గుర్తించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ 54 బ్లాక్ స్పాట్లను ఆర్అండ్‌బీ గుర్తించింది. వీటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయడం, సైన్‌బోర్డులు పెట్టడం, భద్రతాపరమైన అవగాహన కల్పించే పనుల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి. ఈ బ్లాక్‌స్పాట్లలోనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

**రాష్ట్రంలో ఇదీ పరిస్థితి**

రాష్ట్రవ్యాప్తంగా 1.10 లక్షల కిలోమీటర్ల రోడ్డు నెట్‌వర్క్ ఉంది. ఇందులో రోడ్లు, భవనాల శాఖలో పరిధిలో 32,500 కిలోమీటర్లు ఉంది. స్టేట్ రోడ్డు 27,461 కిలోమీటర్లు, జాతీయ రహదార్లు 2690 కిలోమీటర్ల మేర ఉంది. ఇందులో జిల్లాలకు సంబంధించిన మేజర్ రోడ్లు 12,079 కిలోమీటర్లు ఉన్నాయి. ఈ రోడ్ల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా చేస్తే ప్రమాదాలకు చెక్ పెట్టొచ్చు. ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూనే, భారత రోడ్డు కాంగ్రెస్ ప్రమాణాలకు అనుగుణంగా రోడ్లను నిర్మించాలి.

**70 శాతం ప్రమాదాలు ఇక్కడే**

రాష్ట్రంలో 70 శాతం రోడ్డు ప్రమాదాలు బ్లాక్‌స్పాట్ల మూలానే జరుగుతున్నట్టు పోలీస్ రికార్డులు చెబుతున్నాయి. చేవెళ్ల ఘటన ఇందులోకే వస్తుంది. ఈ ఏడాదిలో గత సెప్టెంబరు నాటికి 7,333 రోడ్డు ప్రమాదాలు జరిగినట్టు సమాచారం. హైరిస్క్ జోన్లల్లో కనీసం 2,702 మంది చనిపోయినట్టు లెక్కలు న్నాయి. రోడ్ల డిజైన్లల్లో లోపాలు, తీవ్రమైన మూల మలుపులు, రోడ్డు నిర్మాణ, నిర్వహణా ప్రమాణాలు చాలా బలహీనంగా ఉండటం ప్రమాదాలకు మరోకారణం.


అధికారిక లెక్కల ప్రకారం జాతీయ రహదారుల వెంట ఉన్న నిజామాబాద్, జగదల్‌పూర్, బీజాపూర్‌తోపాటు ఔటర్ రింగు రోడ్డు చుట్టూ ఈ రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. బ్లాక్‌స్పాట్ల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 300 కోట్లు కేటాయించినా ఆశించిన మేరకు వేగంగా పనులు జరగడం లేదు. ఈ ప్రమాదాల నివారణకు తమిళనాడు మోడల్‌ను అమలుచేయడానికి మరో రూ. 900 కోట్ల నిధులు అవసరం. ట్రాఫిక్ సిగళ్లు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, స్పీడ్ కంట్రోల్ వ్యవస్థలు, రోడ్లను వెడల్పు చేయడం తదితర చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ నిరంతరం చేపట్టాల్సిన పనులే కావడం గమనార్హం.

# మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్

## ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరిక

**న్యూయార్క్,**

న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు.




విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ ఛైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బ్జడెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

# 38వరోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

### సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు

### 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు

**వాషింగ్టన్,**

:అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో




10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.

# అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

### చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్

**ఇస్లామాబాద్,**

ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టా÷-గ్గ్÷ట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర



దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అఎ÷-గాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది. అప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

# నాకే ఈ పరిస్థితి ఎదురయితే..

### సామాన్యుల గతేం కాను: మెక్సికో అధ్యక్షురాలు

**న్యూఢిల్లీ,**

మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచౌకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు. దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. ఈ ఘటనపై క్లాడియా తాజాగా స్పందించారు. ఈ మేరకు తనపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు పెట్టారు. ఈ ఘటన మెక్సికోలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులను ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. 'పురుషాధిక్యత, లైంగిక వేధింపులతో దేశంలోని మహిళలు ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈరోజు దేశ అధ్యక్షురాలైన నాకే ఇలా జరిగితే.. మన దేశంలోని యువతుల పరిస్థితి ఏంటి..? మహిళల వ్యక్తిత్వాన్ని దుర్వినియోగం చేసే హక్కు ఏ వ్యక్తికీ లేదు' అని క్లాడియా పేర్కొన్నారు.

# జిల్లాల పునర్ వ్యవస్థీకరణ

### మరోమారు కేబినేట్ కమిటీ భేటీ

### చంద్రబాబుకు తుది నివేదిక అందించే యత్నం

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై



మంత్రులు మాట్లాడారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశంలో చర్చించిన అంశాలతో తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

# దుబాయ్‌లో కొనసాగుతున్న నారాయణ పర్యటన

### పెట్టుబడులు లక్ష్యంగా

### పలు సంస్థలతో భేటీ

**అమరావతి,**

ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్‌లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్‌లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది. ఈరోజు (బుధవారం) బీఆ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, అరబ్ – ఇండియా స్పైసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశంకానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ఎ÷-లాంట్‌లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ – ఇండియా స్పైసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్‌లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

# యూపిలో పట్టాలు దాటుతుండగా ఘోరం

### రైలు ఢీకొని నలుగురు యాత్రికుల దుర్మరణం

**లక్నో,**

ఉత్తరప్రదేశ్‌లో రైలు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. మిర్జాపూర్‌లో బుధవారం రైల్వే పట్టాలు దాటుతున్న యాత్రికులను ఓ రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. కార్తీక పౌర్ణమి నేపథ్యంలో యాత్రికులు గంగానదిలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి చోపాన్ ప్రాంతం నుంచి వారణాసికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యాత్రికులు చోపాన్-ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలులో చునార్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం వారు ప్లాట్‌ఫాం వైపు దిగకుండా మరోవైపు ఉన్న పట్టాలపై దిగారు. అక్కడి నుంచి ఎదురుగా ఉన్న ప్లాట్‌ఫాం పైకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ట్రాక్ పైకి వచ్చిన హౌరా-కల్కా నేతాజీ ఎక్స్‌ప్రెస్ వారిని ఢీకొట్టింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

# మరికొంత తగ్గిన బంగారం వెండి

**హైదరాబాద్,**

:డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్‌లో కోతపై కూడా ఆశలు సన్నగిల్లుతుండటంతో బంగారం రేటు నానాటికీ పడిపోతోంది. అంతర్జాతీయ ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ భారత్‌లో కూడా పసిడి ధరలు దిద్దుబాటుకు లోనవుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం బుధవారం ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ. 1,22,540గా ఉంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.800 మేర ధరలో కోత పడింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య

**సంగారెడ్డి,**

అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**విజయవాడ,**

బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.